సవరవిల్లి లో పర్యటించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-భోగాపురం: మండలంలో సవరవిల్లి గ్రామంలో ఎమ్మెల్యే మాధవి బుధవారం పర్యటించారు. గ్రామంలో త్రాగునీటి కొరత, అధ్వానమైన డ్రైనేజీ వ్యవస్థ, పరిశుభ్రత లోపం, రోడ్ల దుర్వస్థితి, వీధి దీపాల లేమి, కాలువల మూసివేత, మలిన జలాల పారుదల సమస్యలు వంటి అనేక సమస్యలను గ్రామస్తులు ఎమ్మెల్యే కు వివరించారు. గ్రామ పరిశుభ్రతకై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని, త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి ప్రజల సహకారం కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తానన్నారు. పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మిగిలిన దేవాదాయశాఖ భూముల సంగతేంటి..?

- సాగు పేరుతో రైతుల ఆధీనంలో ఆలయ భూములు
- కొన్నిచోట్ల అమ్మకాలు, కొనుగోళ్ళు యధాతధం -అధికారులు వీటిపై పరిశీలన చేస్తారా..!

విశాలాంధ్ర-జామి: మండలంలోని దేవాలయ భూములను సాగు చేస్తున్న రైతులలో, ఆయా భూములను కొనుగోలు చేసిన పలువురిలో ప్రస్తుతం కల్లోలం నెలకొంది. జామిలోని దొండపర్తి సమీపంలో భీమస్టఇంగి శ్రీవేణుగోపాల స్వామి ఆలయానికి చెందిన భూమిని కొనుగోలు చేసిన ఓ వ్యాపారి రేకుల షెడ్డు నిర్మిస్తే దేవాదాయశాఖ అధికారులు వెంటనే వచ్చి కూల్చి వేసారు. అలాగే హెచ్చరిక బోర్డును పాతారు. ఈ సంఘటన ఇప్పుడు మండలంలో ముఖ్యంగా జామిలో హల్ చల్ చేస్తోంది. జామిలో ఉన్న పురాతన శివాలయానికి దాదాపు 70 ఎకరాలకు పైగా సాగు భూమిఉన్నట్లు అధికారిక లెక్కల ప్రకారం తెలుస్తోంది. ప్రస్తుతం ఈసాగు భూమి రైతుల ఆధీనంలో ఉంది. గతంలో ఈ భూమికి శిస్తులను వసూలు చేసేవారు. అలాగే వేలం నిర్వహించేవారు. కానీ ఏళ్ళ తరబడి ఈ భూముల సంగతిని అధికారులు పూర్తిగా గాలికి వదిలేసారు. దీంతో రైతులు శిస్తులను కట్టడం మానేసారు.

విక్రయాలు, కొనుగోళ్లు సంగతేంటి..?

దేవాదాయశాఖకు చెందిన భూములన్నీ మంచి విలువైన ప్రాంతాలలో ఉన్నాయి. దీంతో ఆయా భూములను సాగు చేస్తున్న వారిలో కొందరు అమ్మకాలు చేస్తున్నారు. పక్కనేఉన్న జిరాయితీ నెంబర్లును వేసి రిజిస్ట్రేషన్‌లు కూడా చేస్తున్నారనే ఆరోప నలు వున్నాయి. ఏళ్ళ తరబడి దేవా దాయశాఖ అధికారులు పట్టించు కోకపోవ డంతో అనేక ప్రాంతాల లో నిర్మాణాలు కూడా జరిగిపోయాయి. గతం లో ఇళ్ళ నిర్మాణా నికి రెవెన్యూ నో చెప్పిన ప్రాంతం లోనే కాలనీలు ఏర్పాటు కావడం విశేషం.

దేవాదాయశాఖ ఏసి పైనే అందరి దృష్టి..

ప్రస్తుతం జిల్లాలో దేవాదాయ శాఖ భూములను పరిరక్షించడంలో కీలకంగా వ్యవహరిస్తున్న అసిస్టెంట్ కమీషనర్ శిరీషా పైనే అందరి దృష్టి ఉంది. జామిలోని మిగిలిన ఆక్రమిత దేవాదాయ భూముల వివరాలను సేకరిస్తారా.. లేదా అనేది అందరిలో అనుమానాలు నెలకొ న్నా యి. భూముల వివరా లను తెలుసుకుని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయా లని స్థానికులు కోరుతున్నారు.

అక్టోబరు 7న పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం ఖరారయ్యింది. అక్టోబరు 6న అమ్మవారి తొలేళ్ల ఉత్సవం, 7న సిరిమానోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కె.శిరీష, సిరిమాను పూజారి బంటుపల్లి వెంకటరావు ప్రకటించారు. అమ్మవారి దేవస్థానం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఉత్సవ వివరాలను వెల్లడించారు. పైడితల్లి అమ్మవారి ఉత్సవాలకు సెప్టెంబరు 12న పందిరాటతో శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ఆరోజున చదురగుడి వద్ద ఉదయం 9.30 గంటలకు, వనం గుడివద్ద 11 గంటలకు పందిరి రాట వేస్తామని చెప్పారు.

అదేరోజున మ్మవారి మండల దీక్ష ఉదయం 8 గంటలకు చదురగుడి వద్ద ప్రారంభిస్తామన్నారు. అక్టోబరు 2న అర్ధమండల దీక్ష ప్రారంభమవుతుందన్నారు. 6వ తేదీ సోమవారం తొలేళ్ల ఉత్సవం, 7వ తేదీ మంగళవారం సిరిమానోత్సవం జరుగుతుందని తెలిపారు. పెద్ద చెరువులో 14న తెప్పోత్సవాన్ని, 19వ తేదీ ఆదివారం కలశజ్యోతి ఊరేగింపు వనం గుడివద్ద సాయంత్రం 5.30 గంటలకు ప్రారంభమవుతుందని చెప్పారు. 21వ తేదీన ఉయ్యాల కంబాల ఉత్సవాన్ని నిర్వహిస్తామని, 22న చండీహెూమం, పూర్ణాహుతితో పైడిమాంబ ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. అదేరోజు అమ్మవారి దీక్షదారులు దీక్ష విరమణ చేస్తారని చెప్పారు. ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈఓ శిరీష, పూజారి వెంకటరావు కోరారు. విలేకర్ల సమావేశంలో ఆలయ సూపరింటెండెంట్ వైవి రమణి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ముఖ్యమైన తేదీలుగాఅమ్మవారి పందిరి రాట సెప్టెంబరు 12,తొలేళ్ల ఉత్సవం అక్టోబరు 06,సిరిమానోత్సవం అక్టోబరు 07,తెప్పోత్సవం అక్టోబరు 14,ఉయ్యాల కంబాల అక్టోబరు 21న జరుగుతుందని తెలిపారు.

భారీ వర్షాల పట్ల అప్రమత్తం

అధికారులంతా ప్రధాన కేంద్రాల్లోనే ఉండాలి

సెలవులు రద్దు కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర - విజయనగరం: రానున్న 5 రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని వాతా వరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో అధికార యంత్రాం గమంతా అప్రమతంగా ఉండా లని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఎం.పి.డి.ఓ లు, తహసిల్దార్లు, మండల ప్రత్యేకాధికరులు, ఈ.ఓ.పి.ఆర్.డి లు, మున్సిపల్ కమీషనర్ ల తో వెబెక్స్ నిర్వహించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి అధికారులంతా వారి ప్రధాన కేంద్రాల్లోనే ఉండాలని, ఏ ఒక్కరికి సెలవులు మంజూరు చేయడం జరగదని స్పష్టంచేసారు. పూసపాటి రేగ, భోగాపురం మండలాల్లో అధికారులు ఎక్కువ దృష్టి పెట్టాలని, మత్స్యకారులు వేటకు వెళ్ళకుండా చూడాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎటువంటి ప్రాణ, ధన నష్టం జరగకుండా చూడాలని సూచించారు. ఆర్.డబ్ల్యు.ఎస్. అధికారులు పైప్ లైన్ల ను తనిఖీ చేయాలనీ , మంచినీటి పైప్ లు ఉన్న చోట డ్రైనేజి పైప్ లు లేకుండా చూడాలని , ప్రజలకు సురక్షిత తాగు నీరందించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అత్యవసర మందులు , క్లోరిన్, బ్లీచింగ్ తదితర సామాగ్రి తో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పారిశుధ్యం బాగుండాలని, ఎక్కడా నీటి నిల్వలు లేకుండా చూడాలని తెలిపారు. వ్యవసాయ అధికారులు , ఇరిగేషన్ అధికారులు వర్షాలు తగ్గే వరకు జాగ్రత్తగా ఉండాలని క్షేత్ర స్థాయి పర్యవేక్షణలు చేస్తూ ఏదైనా సంఘటన జరిగితే వెంటనే చర్యలు తీసుకునేలా ఉండాలని తెలిపారు. కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ 08922 236947 ఏర్పాటు చేయడం జరిగిందని, 24/7 డ్యూటీ లో సిబ్బంది ఉంటారని, అత్యవసర సేవల కోసం ప్రజలు, అధికారులు కాల్ చేయాలనీ తెలిపారు.

మహిళలకు ఇచ్చిన హామీలన్నీ అమలుచేయాలి

నగర మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఎన్నికలకు ముందు మహిళలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. బుధవారం 45వ డివిజన్ కేవెల్ పురం వద్ద బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పెద్దలు అధికారంలోకి రాకముందు సూపర్ సిక్స్ అంటూ హామీలు గుప్పించి వాటిలో ఏఒక్కటిసంపూర్ణంగాఅమలుచేయలేకపోతున్నారని విమర్శించారు. ఈనెల 15న అమలు చేస్తామన్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తూ తూ మంత్రంగాఅమలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే తల్లికివందనం, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్‌ల పథకాలను అసంపూర్ణంగా అమలు చేస్తున్న విషయాన్ని ప్రజలంతా గుర్తిస్తున్నారన్నారు. అనేక హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత ప్రజలకు మోసం చేయడం చంద్రబాబుకు కొత్త కాదన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వల్ల ప్రజలంతా ఎన్నో ఇబ్బందు లు పడుతున్నారన్నారు. నిత్యవసర వస్తువులు రోజురోజుకీ పెరుగుతు న్నప్పటికీ వాటిని పట్టిం చుకునే పరిస్థితి లేదన్నారు.

కూటమి నాయకులంతా ప్రజల మధ్య తిరిగే పరిస్థితి లేదన్నారు. ప్రస్తుతం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో ప్రజలంతా తమ వద్దకు వచ్చి పూర్తిగా మోసపోయామన్న విషయా న్ని చెబుతున్నారన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలన్నీ కచ్చితంగా అమలు చేయాలన్నారు. ముఖ్యంగా మహిళలకు అనేక హామీలు ఇచ్చి మోసం చేయడం చంద్రబాబుకు పరిపాటిగా మారిందన్నారు. ఇప్పటికైనా ప్రజలంతా కూటమి మోసాలను గుర్తించాలన్నారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు లో జరిగే సిపిఐ 28వ

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

గోడ పత్రికలు విడుదల

విశాలాంధ్ర-బొబ్బిలి: భారతకమ్యూనిస్టు పార్టీ సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలు ఈనెల 23 నుండి 25వ తేదీ వరకు ఒంగోలు జిల్లాలో నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ తెలిపారు. బుధవారం సిపిఐ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సిపిఐ పార్టీ నిరంతరం పోరుబాట సాగిస్తుందని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అలంబిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాల పైన. దళిత మైనారిటీలపై జరుగుతున్న దాడుల పైన. ఇల్లు లేని భూములేని నిరుపేదల కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఘన చరిత్ర సిపిఐ పార్టీకి దక్కుతుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో కూటమిప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని. ఎన్నికల్లో సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు అందే విధంగా యొక్క రాష్ట్ర మహాసభల్లో ఉద్యమ కార్యచరణ రూపొందించడం జరుగుతుందని. 23 తేదీన భారీ ర్యాలీ బహి రంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ రాష్ట్ర మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి. మాజీ ఎంపీ కామ్రేడ్ డి రాజా. సిపిఐ పార్టీ జాతీయ డాక్టర్ కే నారాయణ. తెలంగాణ కొత్తగూడెం సిపిఐ పార్టీ ఎమ్మెల్యే కామ్రేడ్ కూణంనేని సాంబశివరావు గారు తో పాటు సిపిఐ పార్టీ ప్రధాన నాయకత్వం ఈ మహాసభలకు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న. సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్. సిపిఐ పార్టీ పట్టణ సహాయ కార్యదర్శి గొల్లపల్లి తవుడు. పట్టన నాయకులు సూరి పాల్గొన్నారు.

తాగునీటి కొరకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి

డివిజనల్ అభివృద్ధి అధికారి హేమ సుందర్

విశాలాంధ్ర-చీపురుపల్లి: గ్రామాల వారీగా ఓహెచ్ ఎస్ఆర్ నీటి ట్యాంకులను ప్రతి 15 రోజులకు ఒకసారి పరిశీలన జరిపి క్లోరినేషన్ చేయించాలని డివిజనల్ అభివృద్ధి అధికారి హేమ సుందర్ పంచాయతీల అధికారులకు సూచించారు. బుధవారం చీపురుపల్లి మండలంలోని దేవరపుద్రం గ్రామంలో పర్యటించి వాహన ట్యాంకర్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వీధులు వారిగా కాలువలలో పేరుకుపోయిన చెత్త నిల్వలను తొలగించాలని సూచించారు. ప్రతి ఇంటి నుండి పొడి చెత్త తడి చెత్తలను సేకరించి సంబంధిత కేంద్రాలకు తరలించాలని తెలిపారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న చెత్త నుండి సంపద కేంద్రాల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సత్య డిగ్రీ కళాశాలలో సాఫ్ట్‌స్కిల్స్‌పై వర్క్‌షాప్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక తోట పాలెం లో ఉన్న సత్య డిగ్రీ కళాశాలలో, డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థుల కోసం ఒక నెలపాటు సాఫ్ట్ స్కిల్స్ పై వర్క్ షాప్ ను నిర్వహించారు. దీనిని ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్యాలు అభివృధి సంస్థ ఉన్నతి ఫౌండేషన్ బెంగళూరు వారి సహకారంతో నిర్వహిస్తున్నారు.కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం వి సాయి దేవ మణి అధ్యక్షత వహించారు. డైరెక్టర్ డాక్టర్ ఎం శశి భూషణ రావు మాట్లాడుతూ, "విద్యార్థులు భవిష్యత్తు ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోవాలంటే సాఫ్ట్ స్కిల్స్ చాలా ముఖ్యమన్నారు.ట్రైనర్ టీ. ప్రత్యూష ఈ శిక్షణలో విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్, టీమ్ వర్క్, లీడర్‌షిప్, టైమ్ మేనేజ్మెంట్, ఇంటర్వ్యూ టెక్నిక్స్ పై ప్రాక్టికల్ ట్రైనింగ్ అందిస్తామని వివరించారు. ఈ సందర్భంగా ఏపీ ఎస్ ఎస్ డి సి కోఆర్డినేటర్ తరుణ్ కుమార్ పట్నాయక్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న ఈ శిక్షణా అవకాశాన్ని విద్యార్థులు పూర్తిగా వినియోగించుకోవాలన్నారు. కళాశాల ఎన్ సి సి ఆఫీసర్ కెప్టెన్ ఎం సత్య వేణి, ట్రైనింగ్ , ప్లేస్మెంట్ ఆఫీసర్ లెఫ్టినెంట్. ఎం. ఉదయ్ కిరణ్ విద్యార్థులు పాల్గొన్నారు.



చురుగ్గా సిసి రోడ్డు నిర్మాణం

మండల పరిషత్ నిధులు రూ.1లక్ష 70వేలతో పనులు



విశాలాంధ్ర-వేపాడ: మండల కేంద్రమైన వేపాడలో మండల పరిషత్ నిధులతో సీసీ రోడ్డు పనులు చురుగ్గా సాగుతున్నాయి. గ్రామానికి చెందిన చీపురుపల్లి దేముడు ఇంటి నుంచి ముప్పన అప్పారావు ఇంటివరకు ఈ సీసీ రోడ్డు నిర్మాణం జరుగుతుంది. మండల పరిషత్ నిధులు రూ.1 లక్ష 70 వేల రూపాయలు మండల పరిషత్ నిధులతో ఈ పనులు చేపట్టడం జరుగుతుందని గ్రామానికి చెందిన నిరుజోగి శ్రీనివాసరావు ఈ పనులు చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈ నెలాఖరు లోగా కనీసం 2 వేల గృహాలు పూర్తి కావాలి : కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం: ఈ ఆగష్టు నెలాఖరు లోగా జిల్లాలో 2 వేల గృహాలను పూర్తిచెయ్యాలని కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అధికారులకు ఆదేశించారు. ప్రస్తుతం రూఫ్ లెవెల్ లో నున్న 2 వేల గృహాలను నెలాఖ రుకు పూర్తయ్యేలా చూడాలని ఎం.పి.డి.ఓ లకు లక్ష్యంగా నిర్ణయించారు. బుధవారం ఎం.పి.డి.ఓ లు, మున్సిపల్ కమీషనర్ల తో వెబెక్స్ ద్వారా గృహ నిర్మాణాల పై సమీక్షించారు. జిల్లాలో పి.ఎం.ఏ.వై అర్బన్, గ్రామీన్ క్రింద 72,496 గృహాలు మంజూరు కాగా 49,127 గృహాలు పూర్తయ్యాయని, మిగిలినవి వివిధ స్థాయిలలో ఉన్నాయని తెలిపారు. రూఫ్ లెవెల్ లో నున్న 2 వేల గృహాలు ఆగష్టు నాటికి , మిగిలిన 21 వేల గృహాలు మార్చ్ 2026 న్నాటికి పూర్తి చెయ్యాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఇక పై ప్రతి వారం సమీక్షించడం జరుగుతుందని, పురోగతి లేని వారి పై చర్యలు తప్పవని తెలిపారు. నిధుల కొరత లేదని, పనులపై శ్రద్ధ చూపాలని, ఇంజనీరింగ్ సహాయకుల తో ఎం.పి.డి.ఓ లు ప్రతి రోజు సమీక్షించుకోవాలని , పనులు వేగంగా జరిగేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో కల్లెక్టరేట్ నుండి హౌసింగ్ పి.డి. మురళీ మోహన్ పాల్గొన్నారు.

పెండింగ్ ల ఉన్న బకాయిలన్నీ విడుదల చేయాలి

ఏపిజిఈఏ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలభాస్కరరావు



విశాలాంధ్ర-విజయనగరం రూరల్: పెండింగ్ లో ఉన్న 11వ పి.ఆర్.సి, డి ఏ, పదవీ విరమణ చేసిన ఉద్యోగుల బకాయిలన్నీ విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బలివాడ బాల భాస్కరరావు డిమాండ్ చేశారు మంగళవారం బాబా మెట్ట వద్ద ఒక ప్రైవేట్ కార్యాలయంలో రండి టీ తాగుతూ మాట్లాడుదాం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 5 నుండి 16 వరకురండి టీ తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం పెండింగ్ ల ఉన్న బకాయిలన్నీ విడుదల చేయాలన్నారు. జిపిఎఫ్ బకాయిలు చెల్లించడంతోపాటు దొంగతనంగా తీసుకున్న 500 కోట్లకు సంబంధించిన విచారణ చేపట్టి దానిని బహిర్గతం చేయాలన్నారు. రాష్ట్ర శాసనసభ ఆమోదంతో ఏర్పడిన చట్టం మేరకు కాంట్రాక్టు ఉద్యోగులందర్నీ రెగ్యులర్ చేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన సమస్యలను పరిష్కరిచకపోతే రానున్న కాలంలో దశల వారి నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా హెల్పింగ్ హాండ్స్

విశాలాంధ్ర-గుర్ల : మండలంలో పోలాయవలస గ్రామంలో అగ్ని ప్రమాదం బాధితులకు హెల్పింగ్ హాండ్స్ సంస్థ అండగా నిలిచింది. అగ్ని ప్రమాదంలో చదువుల సూరి అనే వ్యక్తికి సంబంధించిన ఇల్లు పూర్తిగా దగ్ధమైంది ప్రమాదానికి సర్వం కోల్పోయిన ఆకుటుంబానికి హెల్పింగ్ హాండ్స్ సంస్థ నెల రోజులకు సరిపడే నిత్యవసర సరుకులతో పాటు దుస్తులను అందజేశారు హెల్పింగ్ హాండ్స్ సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సంస్థ సభ్యులు తెలిపారు.

పగటివేళా వెలుగుతోన్న వీధి దీపాలు

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం మండలం లో పలు గ్రామ పంచాయతీ ల లో వీధి దీపాలు రాత్రి, పగలు అనకుండా నిరంతరం వెలుగుతూ దర్శనం ఇస్తున్నాయి. వీటిని పట్టించుకుని నాదుడే కరువైయ్యారు. రాత్రి వేళల్లో వేసి, తెల్లవారుజామున ఆర్పే సంప్రదాయం ఇన్నాళ్లు ఉండేది అని, ఇప్పుడు అలా కరువయ్యింది అని పలువురు పెద్దలు అంటున్నారు. నిరంతరం వెలిగే వీధి దీపాలకు విద్యుత్ బిల్లులు వచ్చి పంచాయతీలల్లో అదనపు విద్యుత్ బిల్లులు వచ్చి డిపార్ట్మెంట్ వారు బిల్లులు చెల్లించమని అడిగితే ఆ భారం ప్రజలమీదే పడుతుంది కదా అని ప్రజల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. నిరంతరం వెలగకుండా రాత్రి వేసి పగలు ఆపినట్లు అయితే కొంతమేరకు అయినా విద్యుత్ పొదుపు అయ్యి పంచాయతీలకు విద్యుత్ బిల్లుల భారం కొంత అయినా తగ్గుతుంది కదా అని, ఇప్పటికి అయినా విద్యుత్ దీపాల సమస్య పై, పై అధికారులు దృష్టిపెట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రైవేటు పాఠశాలలో ఉచిత ప్రవేశాలకు గడువు పెంపు



విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలంలో ఉన్న ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు ఉచితప్రవేశలు గడువు పెంపు.ఆర్ టి సి 12(1) సెక్షన్ ప్రకారం ఈనెల ఆగస్టు 20వ తేదీ వరకు ఒకటవ తరగతిలో ప్రవేశ కోసం అవకాశం లభించిందని మండల విద్యాశాఖ అధికారి తెలిపారు. మూడు నుండి ఐదు కిలోమీటర్ల వరకు పెంచడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు విద్యార్థులు వినియోగించుకోవలసిందిగా వినియోగించు కోవలసిందిగా అన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ 2 తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎంఎస్ పరిశ్రమలో ప్రమాదవశాత్తూ ఉద్యోగి మృతి

మృతదేహంతో కుటుంబీకులు గేటు దగ్గర బైఠాయింపు

సకాలంలో స్పందించి అదుపు చేసిన పోలీస్ శాఖ

రూ.15 లక్షలకు కంపెనీ ఇచ్చేందుకు ఒప్పందం





విశాలాంధ్ర-పూసపాటిరేగ: ఎస్ఎంఎస్ పరిశ్రమలో ఓ ఉద్యోగి ప్రమాదవశాత్తూ మృతిచెందడంతో గేటు బయట మృతదేహంతో వెంపడంకి చెందిన గ్రామ ప్రజలు బైఠాయించారు. ఎస్ఎంఎస్ పరిశ్రమ కి బి షిఫ్ట్ కి వెళ్ళవలసిన ఉద్యోగులను వెళ్ళనివ్వకుండా అడ్డుకున్నారు. వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చి ఊరు పెద్దలను పరిశ్రమ యాజ మాన్యంతో మాట్లాడమని కంపెనీలో పంపారు. వెంపడం గ్రామానికి చెందిన పిన్నింటి శ్రీను(26) ఎస్ఎంఎస్ లో కొంతకాలంగా కెమిస్ట్రీ గా పని చేస్తున్నాడు. ఆదివారం ఉదయం డ్యూటీ లో ఉండగా అకస్మాత్తుగా పడిపోయి స్పృహ కోల్పోయాడు. వెంటనే పరిశ్రమ వెహికల్ లో సిహెచ్ సి కి అక్కడనుండి విజయనగరం ప్రైవేట్ హాస్పిటల్ కి అక్కడ నుండి వైజాగ్ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. దీంతో ఎస్ఎంఎస్ పరిశ్రమ వాళ్ళు విజయనగరం హాస్పిటల్ కి పంపించడం మినహా ఎటువంటి బాధ్యత వహించలేదని. బంధువుల ఆరోపించి నిరసనకు దిగారు దీంతో పరిశ్రమ వర్గాలు దిగివచ్చి 15 లక్షలు ఇచ్చుటకు ఒప్పందం చేసుకొని మృతదేహాన్ని దహన సంస్కారాలు నిమిత్తం తమ సొంత గ్రామానికి తీసుకువెళ్లారు.

ప్రొక్లైన్ ఎక్కిస్తూ...అదుపుతప్పి డ్రైవర్ మృతి

విశాలాంధ్ర-మెంటాడ: అనంతగిరి మండలం బూరిగ నుండి మెంటాడ మండలం వానిజ వరకు 2.5 కోట్లతో ఎనిమిది కిలోమీటర్ల తారు రోడ్డు పనులు ముగించికుని తిరిగి ప్రయాణం అవ్వటానికి సిద్ధపడుతూ ప్రొక్లైన్ను విశాఖపట్నం తీసుకెళ్లడానికి ట్రాలీపై ఎక్కిస్తున్న సమయంలో ప్రొక్లైనర్ అదుపుతప్పి మీద పడిపోవడంతో ట్రాలీ డ్రైవర్ మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. మంగళవారం రాత్రి 11 గంటలకు మెంటాడ మండలం వానిజ గ్రామానికి సమీపంలో ట్రాలీపై ప్రొక్లైన్ ను ఎక్కిస్తుండగా అదుపుతప్పి బోల్తా పడింది ఈ ప్రమాదంలో ట్రాలీ డ్రైవర్ బీహార్ కు చెందిన ప్రమోద్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందారని మెంటాడకు చెందిన తాడి రాంబాబుకు తీవ్ర గాయాలు అయ్యాయని కేంద్ర ఆసుపత్రికి తరలిస్తున్నట్లు బుధవారం ఆంధ్ర ఎస్ఐ సీతారాం తెలిపారు. ఆయన సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

శ్రీ సాయి సూర్య హాస్పిటల్ లో అగ్ని ప్రమాదాలపై అవగాహన



విశాలాంధ్ర -రాజాం: రాజాం శ్రీ సాయి సూర్య హాస్పిటల్‌లో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఫైర్ అవేర్నెస్, మాక్ డ్రిల్ కార్యక్రమం జరిగింది. ఫైర్ ఆఫీసర్ పైల అశోక్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో, హాస్పిటల్ సిబ్బందితో పాటు అక్కడున్న ప్రజలకు అగ్నిప్రమాదాల నివారణ, ఫైర్ ఎక్స్టింగ్విషర్ల వాడకం, సురక్షితంగా బయటపడే మార్గాలపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ శిక్షణతో సిబ్బంది అగ్ని ప్రమాదాల పట్ల మెరుగైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ముసిరాంలో నాటు తుపాకితో హత్యకు పాల్పడ్డ వ్యక్తి అరెస్టు ...

విశాలాంధ్ర-కొత్తవలస : ఆస్తి తాగాదా కారణంగా ఈ నెల 5న కొత్తవలస మండలంలోని ముసిరాం గ్రామంలో గ్రామానికి చెందిన సిమ్మ అప్పారావు(60)ను కోటపాడు మండలం, పాతవలస గ్రామానికి చెందిన సిమ్మ అప్పారావు(40) నాటుతుపాకీతో కాల్చి హత్యకు పాల్పడిన సంగతి పాఠకులకు తెలిసిందే. ఈ నేపథ్యంలో మృతుని బంధువులు, కుటుంభ సభ్యుల పిర్యాదు మేరకు విజయనగరం డిఎస్పి ఎం.శ్రీనివాసరావు, కొత్తవలస సిఐ షణ్ముఖరావులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. హంతకుడ్ని బుధవారం సీతంపేట గ్రామంలో అనుమానస్పదంగా తిరుగుతుండగా కొత్తవలస పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసినట్లు డిఎస్పి మీడియా సమావేశంలో వెల్లడించారు. హంతకుడు హత్య సమయంలో వినియోగించిన నాటుతుపాకిని మద్రివలస వద్ద స్వాదీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఈ హత్యోదంతం తరువాత కొత్తవలస మండలంలో వివిధ గ్రామాల్లో అక్రమంగా వినియోగిస్తున్న కొందరు గుండెల్లో అలజడి మొదలైంది. దీంతో కొత్తవలస మండలంలో 2చోట్ల 2నాటు తుపాకీలు భాహిరంగ ప్రదేశాల్లో గుర్తు తెలియని వ్యక్తులు పడేయడంతో వాటిని కూడా స్వాదినం చేసుకున్నట్లు డిఎస్పి వివరించారు. అక్రమంగా ఎవరైనా తుపాకీలు కలిగి ఉండటం నేరమని, అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మీడియా సమావేశంలో ఎస్సై పి.ప్రసాదరావు, ఏఎస్సై యువరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దేశ సమగ్రతకు త్రివర్ణ పతాకం స్ఫూర్తి

విశాలాంధ్ర - విజయనగరం: దేశ సమగ్రతకు, సౌభ్రాతృత్వానికి త్రివర్ణ పతాకం స్ఫూర్తిగా నిలుస్తుందని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య అన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బుధవారం చేపట్టిన బైక్ ర్యాలీని ఆయన జండా ఊపి ప్రారంభించారు. స్థానిక అంబేద్కర్ జంక్షన్ (బాలాజీ జంక్షన్) నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా మయూరి జంక్షన్ వరకు సాగింది. ఈ ర్యాలీలో నగరపాలక సంస్థ కార్యాలయ సిబ్బంది, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు. ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని వివిధ దశల్లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

సచివాలయాలను తనిఖీ చేసిన నగరపాలక సహాయ కమిషనర్

విశాలాంధ్ర-విజయనగరం: స్థానిక ఫూల్ బాగ్ 2వ నెంబర్ సచివాలయాన్ని, విజయలక్ష్మి నగర్ లోని 4వ నెంబర్ సచివాలయాన్ని బుధవారం నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా సచివాలయాలకు చేరుకున్న ఆయన రికార్డులను తనిఖీ చేశారు. హాజరు పట్టీని గమనించారు. కార్యదర్శులు విధుల నిర్వహణ ఏ విధంగా చేపడుతున్నారని ఆరా తీశారు. ఈ సందర్భంగా సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు మాట్లాడుతూ మెరుగైన పౌర సేవలను అందించి, ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలు సక్రమంగా అమలయ్యే విధంగా కార్యదర్శులు జాగ్రత్త వహించాలన్నారు.

వరి రైతులు ఇన్సూరెన్స్ చేయించుకోవాలి

విశాలాంధ్ర - వేపాడ: ఖరీఫ్ సీజన్‌లో వరి వేసిన ప్రతి రైతు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారిని ఎం.స్వాతి అన్నారు. మండలంలోని సోంపురం, గుడివాడ గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తవలస ఏడిఏ భానులత హాజరై మాట్లాడారు. వ్యవసాయ రైతులు ఎద వరి సాగులో కలుపు యాజమాన్యంకి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. వరి పంటలో ఎకరాకు రూ.200లు చెల్లించినట్లయితే ఇన్సూరెన్స్ కవర్ అవుతుందని దీని వలన వరి పంటకు కరువు తుఫాను లాంటి ప్రకృతి విపరీత్యాలు వచ్చినట్లయితే ఇన్సూరెన్స్ వలన ఒక భరోసా కలుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఏఇఓ హక్కు నాయుడు, విఏఏలు హాజరయ్యారు.

లీగల్ మెట్రాలజీ రూల్స్‌పై అవగాహన

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: ఉప నియంత్రకులు, లీగల్ మెట్రాలజీ శాఖ, విజయనగరం బి.మనోహర్ ఆధ్వర్యంలో లీగల్ మెట్రాలజీ (తూనికలు కొలతలు) శాఖ కార్యాలయ ఆవరణలో బుధవారం "బేకరీ, స్వీట్స్ దుకాణదారులకు" లీగల్ మెట్రాలజీ శాఖ వారి చట్టం, రూల్స్ గురించి "అవగాహన సదస్సు" నిర్వహించారు. వర్తకులు పాటించవలసిన నియమాలు, నిబంధనల గురించి ఉప నియంత్రకులు బి.మనోహర్ వివరించారు. ప్యాకేజీ ఫుడ్స్ విషయములో అనుసరించవలసిన నియమ నిబంధనల గురించి, కాటా సరిచూసి ముద్రలు వేయు ప్రక్రియల గురించి వర్తకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం కోఆర్డినేటర్ చదలవాడ ప్రసాద్, రామకృష్ణ, పి.వి.రంగా రెడ్డి పాల్గొన్నారు.

పద్యతిలక రాఘవేంద్రరావుకు మానాప్రగడ శేషసాయి పురస్కారం

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్: సాహితీ పర్జన్యుడు శేషసాయి చిలికించిన పద్యసుగంధం మధుర సుగంధ సాహితీ ప్రవంతిగా మారి తీయని తేనెల పువ్వుల వర్షం కురిపించిందని ప్రముఖ సాహితీవేత్త సంగడి వీరరాఘవేంద్రరావు పేర్కొన్నారు. గురజాడ పాఠశాలలో తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మధుర వచస్వి మానాప్రగడ శేషసాయి జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ విజయనగర సాహితీ లోకంలో వెలుగుపూలు పూయించిన సృజనామూర్తి శేషశాయి అన్నారు. 2025 సంవత్సరానికి గాను మానా ప్రగడ శేషశాయి పురస్కారాన్ని తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్, జన విజ్ఞాన వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎంవిఆర్ కృష్ణాజీతో కలిసి రాజమండ్రికి చెందిన పద్యతిలక బిరుదాంకితులు రాఘవేంద్ర రావుకు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ జక్కు రామకృష్ణ, విజయనగరం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు జివి శ్రీనివాస్, మానాప్రగడ శ్రీనివాస సుధీమణి, ప్రసాదవర్మ, సంగడి శ్రీగణేష్ పాల్గొన్నారు.

వ్యవసాయ రంగంలోకి కార్పొరేట్ కంపెనీలను రానివ్వొద్దు

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్: వ్యవసాయ రంగంలోకి కార్పొరేట్ కంపెనీలను రానీయవద్దని ఏఐసిసి, పిసిసి అధ్యక్షురాలు షర్మిలరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షులు కామన ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకు బుధవారం విజయనగరం జిల్లా కలెక్టర్ ఆఫీస్ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరిపి విద్యాసాగర్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చినప్పటినుండి వ్యవసాయ మార్కెట్ల చట్టాన్ని విదేశీ స్వదేశ కంపెనీల ఎగుమతి దిగుమతి వ్యాపారుల ప్రయోజనాలు అనుగుణంగా మార్పులు చేసిందన్నారు. అలానే మోడీ, ఎలక్షన్ కమిషనర్ కలిపి ఓట్ల దొంగతనం చేసి అధికారంలోకి వచ్చి భారత దేశ ప్రజల ఓట్లు కొల్లగొట్టి రాజ్యాంగాన్ని తుంగలో త్రొక్కి ప్రజలను నానా ఇబ్బందులు గురి చేస్తూ కార్పొరేట్‌కు కొమ్ము కాస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ ఆద్యక్షులు బెవర సత్యం, జనరల్ సెక్రటరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

16 నుంచి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: ఈ నెల 16 నుంచి 20 వ తేదీ వరకు శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర్ల దివ్య ఆశీస్సులతో త్రైతసిద్ధాంతము ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ప్రతి ఒక్కరూ ఆహ్వానితులే అని ప్రబోధ సేవా సమితి,ఇందూ జ్ఞాన వేదిక జిల్లా శాఖ అధ్యక్షుడు వి.శంకరరావు అన్నారు. బుధవారం గురజాడ కళాభారతి కార్యాలయంలో ఉత్సవాలకు సంబంధించి ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ మేరకు సమితి అధ్యక్షుడు శంకరరావు మాట్లాడుతూ ప్రతి ఏటా ఈ ఉత్సవాలను జిల్లా కేంద్ర గ్రంథాలయం, గురజాడ కళాభారతి ఆడిటోరియంలోనే ఘనంగా నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగానే ఈ ఏడాది కూడా అక్కడే ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ ఉత్సవాల్లో పాల్గొని దేవాదిదేవుడు శ్రీకృష్ణుని ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు నాయుడు, రామకృష్ణ, సూరిబాబు, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీపై జగన్ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

విశాలాంధ్ర - బొబ్బిలి : గత కొన్ని రోజులుగా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా తీసుకున్న తప్పుడు నిర్ణయాలపై పార్లమెంట్ సాక్షిగా పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీపై జగన్మోహన్ రెడ్డి చేసిన తప్పుడు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జ్ ముప్వల శ్రీనివాసరావు తీవ్రంగా ధ్వజమెత్తారు. 151 నుంచి 11 కి పడిపోయిన వైసీపీ నాయకుడు కి మతి పోయి మాట్లాడుతున్నారని అన్నారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్న తప్పుడు నిర్ణయాలపై మోడీకి వ్యతిరేకంగా జగన్ ఏనాడు మాట్లాడ లేదన్నారు. ఒకవేళ మోడీకి వ్యతిరేకంగా మాట్లాడితే తనపై ఉచ్చు బిగిస్తాడనే భయంతో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేరు ఎత్తే అర్హత జగన్‌కి లేదని, కాంగ్రెస్ పార్టీని గానీ నాయకులను గాని తప్పుడు మాట్లాడితే ఊరుకునేది లేదని ముప్వల అన్నారు. రాహుల్ గాంధీ పై ఏవైతే తప్పుడు వ్యాఖ్యలు చేశారో వెంటనే ఉపసంహరణ చేసుకోవాలని డిమాండ్ చేశారు.

దోమల నియంత్రణకు చర్యలు

విశాలాంధ్ర - విజయనగరం : నగరంలో దోమల నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటున్నామని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఆదేశాలతో ప్రజారోగ్య సిబ్బంది పలు ప్రాంతాలలో దోమల వృద్ధి కేంద్రాలను నశింపజేయడానికి అవసరమైన ఆయిల్ బాల్స్‌ను విడిచిపెట్టారు. చెరువులు, కుంటలు, కాలువలలో నీరు నిలువ ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేకించి తయారు చేసిన ఆయిల్ బాల్స్ ను విడిచిపెట్టారు. కాలువల్లో పేరుకుపోయిన పూడికలను తొలగించి వేశారు. చెత్తాచెదారాలను ప్రక్షాళన చేసి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను ఇప్పటికే గుర్తించి ఆయాచోట్ల ఆయిల్ బాల్స్ ను విడిచిపెట్టామన్నారు. ఆయిల్ బాల్స్ పిచికారి విధానంలో కొత్త పద్ధతిని ఈసారి ప్రయోగిస్తున్నట్లు చెప్పారు. ఆయిల్ బాల్స్ ను చిన్నచిన్న గోని సంచులలో మూటగా కట్టి ఐదు రోజులపాటు నిల్వ ఉంచిన తర్వాత వాటిని నీటి నిల్వ కేంద్రాల వద్ద విడిచిపెట్టడం జరుగిందన్నారు. ఈ విధానం వల్ల సత్ఫలితాలు వచ్చే అవకాశం ఉందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రజలు కూడా దోమల నియంత్రణకు కృషి చేయాలన్నారు. ఎక్కడా నీరు నిలవ లేకుండా చూడాలన్నారు. కాలువలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

జిల్లాలో రూ.26 కోట్ల అంచనాతో జలవనరుల పనులు

జిల్లా స్థాయి ఇంప్లిమెంటేషన్ కమిటీలో ఆమోదం తెలిపిన కలెక్టర్

విశాలాంధ్ర - విజయనగరం: జలవనరుల శాఖ ద్వారా రిపేర్, రెనోవేషన్, రెస్టరేషన్ ఆర్ ఆర్ ఆర్ క్రింద 26 కోట్ల రూపాయల అంచనాతో 44 పనులకు జిల్లా ఇంప్లిమెంటేషన్ కమిటీలో జిల్లా కలెక్టర్ ఆమోదం తెలిపారు. నీటివనరుల పునరుద్ధరణ , పరిరక్షణ, ఆక్రమణల నుండి రక్షించడం, తాగునీటి లభ్యతను పెంచడం, భూగర్భ జలాల రీచార్జ్‌కు ఉద్దేశించిన ఈ పథకం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించనున్నాయని కలెక్టర్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా ఇంప్లిమెంటేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ ప్రతిపాదనలను టెక్నికల్ అడ్వైజరీ కమిటీ ఆమోదం పొందిన తర్వాత పనులు ప్రారంభం అవుతాయని కలెక్టర్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో నిధులు కేటాయిస్తాయని అన్నారు. ఈ పనులకు ఆమోదం లభిస్తే జిల్లాలో 6873 ఎకరాల ఆయకట్టుకు నీరందుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఈఈ ఎం.వి.రమణ, గ్రౌండ్ వాటర్ డిడి ప్రవీణ్ కుమార్, ఆర్.డబ్ల్యు.ఎస్ ఎస్ఈ కవిత, సెంట్రల్ వాటర్ కమిషన్ ఏ.డి. సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

15 నుండి మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వారోత్సవాలు

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: పద్మవిభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వారోత్సవాలను ఆగస్టు 15 నుండి ఆగస్టు 22 వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు (బాలు) తెలిపారు. ఈ సందర్భంగా వారోత్సవాల కరపత్రాలను బుధవారం జనసేన పార్టీ నాయకులు, తూర్పు కాపు రాష్ట్ర చైర్ పర్సన్ పాలవలస యశస్వి, జనసేన పార్టీ యువనాయుకులు గురాన అయ్యలు విడుదల చేశారు. అనంతరం త్యాడ రామకృష్ణారావు (బాలు) మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర చిరంజీవి యువత ఆదేశాల మేరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 15న కామాక్షి నగర్ లో జెండావందనం, మొక్కలు నాటే కార్యక్రమం, 16వ తేదీన కె.ఎల్.పురం, రితిక్ డాన్స్ స్టూడియోలో మెగా డాన్స్ పోటీలు, 17న జనసేన వీరమహిళలుకు సత్కారం, 18న అన్నసమారాధన,19న మెగా వైద్య శిబిరం, 20న సీనియర్ మెగాభిమానులకు సత్కారం, 21న మట్టివినాయక ప్రతిమలు పంపిణీ,22 గురువారం ఉదయం సర్వమత ప్రార్ధనలు, ఎన్.సి.ఎస్ థియేటర్‌లో మెగా రక్తదాన శిబిరం, కేక్ కటింగ్‌తో పుట్టినరోజు వారోత్సవ వేడుకలు ముగుస్తాయన్నారు. కార్యక్రమాలన్నీ విజయనగరం జిల్లా చిరంజీవి యువత, అంజనీపుత్ర చిరంజీవి ప్రజాసేవా సంఘం బ్లడ్ డోనర్స్ క్లబ్ అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ నిర్వహణలో జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు లాలిశెట్టి రవితేజ, జనసేన యువ నాయకులు, అంజనీపుత్ర చిరంజీవి ప్రజాసేవాసంఘం అధ్యక్షులు కొయ్యాన లక్ష్మణ్ యాదవ్, అంజనీపుత్ర కార్యదర్శి, జిల్లా చిరంజీవి యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి లోపింటి కళ్యాణ్, జనసేన నాయకులు లంకాపట్నం కుమార్, రఘు, రామకృష్ణ, భరత్ పాల్గొన్నారు.

రైతుల ట్రాక్టర్ ర్యాలీలో ఎమ్మెల్యే మాధవి

విశాలాంధ్ర - డెంకాడ: ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు రైతులకు ఆర్థిక సహాయం అందించిన సందర్భంగా రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ బుధవారం రైతులతో ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు ఆధ్వర్యంలో నాతవలస టోల్ ప్లాజా వద్ద నుండి పూసపాటి ఏఎంసి కార్యాలయం వరకు ట్రాక్టర్ల ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని రైతులకు అన్ని విధాల అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు, విశాఖ నార్త్ పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్ , మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, మహంతి శంకర్రావు, పార్లమెంట్ అధికార ప్రతినిధి గేదెల రాజారావు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి పతివాడ విద్యాసాగర్ నాయుడు పాల్గొన్నారు.

ర్యాగింగ్ వద్దు భవిష్యత్తు ముద్దు

విశాలాంధ్ర - విజయనగరం కంటోన్మెంట్: జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు ఎం.బబిత ఆదేశాల మేరకు ఎం.వి.జి.ఆర్. ఇంజనీరింగ్ కాలేజీలో ర్యాగింగ్‌పై ఏర్పాటుచేసిన న్యాయ అవగాహన సదస్సుకు న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఏ.కృష్ణ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 1997లో ఏర్పాటు చేసిన ర్యాగింగ్ నిరోధక చట్టం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఏదైనా విద్యాసంస్థ లోపల లేదా వెలుపల ప్రత్యక్షంగా గాని లేదా పరోక్షంగా గాని ర్యాగింగ్‌కు పాల్పడిన లేదా పాల్గొన్న లేదా ప్రోత్సహించిన లేదా ప్రచారం చేసిన ఎవరైనా దోషిగా తేలితే రెండు సంవత్సరముల వరకు జైలు శిక్ష, పదివేల రూపాయల వరకు జరిమానా లేదా రెండు విధించబడతాయన్నారు. అనంతరం కాలేజీ యాజమాన్యం వారు రూపొందించిన సేటు నో ర్యాగింగ్ పోస్టర్‌ను ముఖ్య అతిథి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ అవగాహన సదస్సులో ఇంజనీరింగ్ కాలేజ్ డైరెక్టర్ పీ.వీ.సీతారామరాజు, ఎం.వి.జి.ఆర్ కాలేజ్ ప్రిన్సిపల్ వైఎంసి శేఖర్, భోగాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.రామకృష్ణ, డెంకాడ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఏ.సన్యాసినాయుడు పాల్గొన్నారు.

మన దేశ స్వాతంత్రాన్ని, ఆహార భద్రతను కాపాడుకుందాం

విశాలాంధ్ర - బొబ్బిలి : హిందుత్వ ముసుగులో దేశ స్వాతంత్రాన్ని తాకట్టు పెడుతున్నారని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.శంకర్రావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.గోపాలు అన్నారు. అమెరికా షరతులు అంగీకరిస్తే మనం సమృద్ధిగా పండించుకునే గోధుమ వరి మొక్కజొన్న వంటి ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకోవలసి వస్తుందన్నారు. పత్తి, సోయాబిన్, జన్యుమార్పిడి విత్తనాలు పన్నులు లేకుండా దిగుమతి చేసుకోవలసి వస్తుందన్నారు. దీనివలన మన రైతాంగం పంటలు అమ్ముకునే అవకాశం లేక దివాలా తీయడం తప్ప మార్గం లేదన్నారు. విద్యుత్తు ప్రైవేటీకరణ ద్వారా ప్రజలపై వేల కోట్ల రూపాయలు భారం వెయ్యాలని మోడీ ప్రభుత్వం చూస్తుందని, ఆదానితో చేసుకున్న ఒప్పందంలో భాగంగా స్మార్ట్ మీటర్లు ఏర్పాటుకు అన్ని రాష్ట్రాల మీద ఒత్తిడి చేస్తుందన్నారు. మన దేశ స్వాతంత్రాన్ని దేశ సంపదను కాపాడుకోవాలని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఫోర్ట్ సిటీ విద్యార్థులు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లా యోగా అసోషియేషన్ వారు నగరంలోని తోటపాలెం గాయత్రీ విద్యాసంస్థల ప్రాంగణంలో శనివారం జిల్లా స్థాయి యోగా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పట్టణంలో రింగ్ రోడ్డు వద్ద ఉన్న ఫోర్ట్ సిటీ పాఠశాలలో చదువుతున్న వి.వర్షిణి, కె.శ్రావ్య, యు.దేవన్ విద్యార్థులు తమ ప్రతిభను కనబరచి సెప్టెంబర్ నెల 5,6,7 తేదీలలో పశ్చిమగోదావరి జిల్లాలోని తాడేపల్లి గూడెంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అదేవిధంగా ఆదివారం నిర్వహించిన యోగా పోటీల్లో కూడా ఫోర్ట్ సిటీ పాఠశాలలో చదువుతున్న కె.శ్రావ్య, పి.వర్షిణి విద్యార్థులు తమ ప్రతిభను కనబరచి సెప్టెంబర్ ఈనెల 21 నుండి 24 వతేదీలలో ప్రత్తి పాడులో జరగబోయే రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కె.ఎ.పి.రాజు (శివ), వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపల్ డాక్టర్ రోయినా ఖాన్, డైరెక్టర్లు మధు, అశీక్, నీలిమ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సర్వజన ఆసుపత్రిని మెడికల్ కాలేజీకి తరలించండి: భీశెట్టి

విశాలాంధ్ర - విజయనగరం రూరల్: విజయనగరం జిల్లా సర్వజన ఆసుపత్రి (జిజిహెచ్)ని ఆధునిక సౌకర్యాలతో గాజులరేగ వద్ద నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాలకు తరలించాలని జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ని కోరారు. బుధవారం కలెక్టర్‌ని క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా సర్వజన ఆసుపత్రిలో రోగులు, వారి బంధువులతోపాటుగా సేవలు అందించే సిబ్బంది, డాక్టర్లు పడుతుతున్న ఇబ్బందులు కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళామని ఓపి, ఐపి పెరగటంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని సీజనల్ వ్యాధులు వచ్చినప్పుడు ఒక్కో మంచంపై ఇద్దరు రోగులు పడుకుంటున్నారని, డాక్టర్లకి మౌలిక సదుపాయాలు లేక సంతృప్తిగా వైద్యం చెయ్యలేని పరిస్థితి ఉందన్నారు. పూర్తిగా తరలించడానికి అధికారులకు, నాయకులకు వీలు కాకపోతే ఓపిని ఇక్కడే ఉంచి ఐపి(ఇన్ పేసేంట్)వార్డులను తరలిస్తే చాలా మేరకు ఆసుపత్రిలో స్థలం ఉంటుందన్నారు.

జేఎన్‌టీయూలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జేఎన్‌టియుఎన్ఎస్ఎస్ యూనిట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్, ఎన్టీఆర్ ట్రస్ట్ వారి సౌజన్యంతో మెగా రక్తదానం శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో జేఎన్‌టియు జీవి, అనుబంధ కళాశాలల విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు. యూనివర్సిటీ ఇంచార్జి వైస్-ఛాన్సలర్, ప్రొఫెసర్ డి.రాజ్యలక్ష్మి, యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.జయసుమ ప్రారంభించిన ఈ శిబిరంలో 130 మంది విద్యార్థులు, సిబ్బంది 130 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. జేఎన్టీయూజీవి ఇంజనీరింగ్ కాలేజీ ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. ఆర్. రాజేశ్వరరావు స్వచ్ఛందంగా రక్తదానం చేసి అందరినీ ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఇంచార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ రక్తదానం చేయుట వలన ప్రాణాలను కాపాడిన వాళ్ళమవుతామన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వి.మణికుమార్, యూనిట్ -1 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఏ.శ్రీనివాసులు, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నుంచి డాక్టర్ సునీల్, డాక్టర్ శిరీష, డాక్టర్ సిహెచ్.నందిని, బ్లడ్ బ్యాంక్ కౌన్సిలర్ బి.అప్పలనాయుడు, వైద్య సిబ్బంది, టెక్నీషియన్లు పాల్గొన్నారు.

ఐ లైట్ ఇండియా పరిశ్రమను సందర్శించిన సీతం విద్యార్థులు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: సత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (సీతం) మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో బిబిఏ, ఎంబీఏ విద్యార్థులు బుధవారం ఐ లైట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను పరిశీలించారు. దీనిలో భాగంగా విద్యార్థులు తయారీ ప్రక్రియలు, నాణ్యత నియంత్రణ, మార్కెటింగ్ వ్యూహాలు, సంస్థ నిర్వహణ పద్ధతుల గురించి ప్రత్యక్ష అవగాహన పొందారు. పరిశ్రమ నిపుణులు విద్యార్థులకు ప్రాక్టికల్ జ్ఞానంతోపాటు మార్కెట్ ట్రెండ్స్ కెరీర్ అవకాశాలపై సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగాధిపతి డా. ఎస్.వరూధిని, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

రెడ్డి కంచేరులో పంచాయతీరాజ్ శాఖ అధికారి పర్యటన

విశాలాంధ్ర-భోగాపురం: మండలంలోని రెడ్డి కంచేరు గ్రామంలో జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి డి.మల్లికార్జునరావు పర్యటించారు. గ్రామంలోని పారిశుధ్య పనులను పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాలలో గ్రామాల సర్వే మరియు ఆధునిక సాంకేతికతతో మ్యాపింగ్ క్షేత్ర స్థాయి పనుల పురోగతిని సమీక్షించారు. ప్రతిరోజు చెత్త సేకరణ, వ్యర్థాల వర్గీకరణ, త్రాగునీటికి క్లోరినేషన్, పరిసరాల శుభ్రత పనులు క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. గ్రామాల సర్వే మరియు ఆధునిక సాంకేతికతతో మ్యాపింగ్ పనులు సమయానికి పూర్తిచేయాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గాయత్రి, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పట్టణంలో నోబెల్ నగర్ వద్ద ఉన్న శ్రీ చైతన్య సిబిఎస్ఇ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రీజినల్ ఇంచార్జ్ శ్రీనివాస్ రావు ముందుగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. రానున్న కాలంలో వీరంతా ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొనడం వల్ల పండగలపై అవగాహన కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.జ్యోతి, కోఆర్డినేటర్ వెంకటరమణ, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు,ఏ వో లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఐ.టి.ఐలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

విశాలాంధ్ర - రాజాం: రాజాం రెడ్‌క్రాస్ చైర్మన్, కొత్తా సాయిప్రశాంత్ కుమార్ తల్లి 75వ జన్మదినం సంధర్భంగా రాజాంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ ఐ.టి.ఐ., రాజాంలో సుమారు 250 మంది విద్యార్థులకు తాగునీరు సరఫరా నిమిత్తం వాటర్ ప్లాంట్ ఏర్పాటు, తన మాతృమూర్తి కొత్తా చంద్రావతి 75 వసంతాలు పూర్తి చేసుకొని, జన్మదినం సందర్భంగా వాటర్ ప్లాంటు ఏర్పాటు చేసి ప్రారంభించారు. విద్యార్థులు, ఐ.టి.ఐ. సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రాజాం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నిర్వహణకు షెడ్ నిర్మించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొత్త సుధా, సౌందర్య, పెంకి చైతన్య కుమార్, ప్రభుత్వ ఐ.టి.ఐ. ప్రిన్సిపాల్ బి.భాస్కరరావు, ట్రైనింగ్ ఆఫీసర్ ఎన్.లక్ష్మణరావు, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్, షణ్ముఖరావు, శాఖా గ్రంధాలయం అధికారి అమర, మానవతా చైర్మన్ బి.వి.అచ్యుతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజి: 3
విజయనగరం
గురువారం 14, ఆగస్టు 2025

హర్ ఘర్ తిరంగా కార్యక్రమం

విశాలాంధ్ర-మెరకముడిదాం : మండలం లో మండల స్థాయి బైక్ ర్యాలీ కార్యక్రమం సుమారు 100 మందితో గర్భాం లో ఈరోజు ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, మండల అభివృద్ధి అధికారి,ఇతర మండల అధికారులు గర్భాం,ఖైరిపురం సచివాలయం మరియు గ్రామ పంచాయతీ లో సిబ్బంది, ప్రజలు, పాత్రికేయులు పాల్గొని విజయవంతం చేశారు. జాతీయ జెండా ప్రాశస్త్యం, దేశభక్తిని ముందు తరాలకు అందించటానికి తగిన నినాదాలతో ర్యాలీ హెూరెత్తింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లలితా దేవి ఆలయానికి విద్యుత్ దీపాల వితరణ..

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి పట్టణ కేంద్రంలోని శివరాం రోడ్ లో శ్రీ సంతోషిమాత స్పటిక లింగ సహిత శ్రీ లలితా దేవి ఆలయం పునర్ని ర్మాణం జరుగుతున్న నేపథ్యంలో బుధవారం నాడు ఆలయానికి సంబంధించిన విద్యుత్ కాంతులకు సంబంధించి పది ట్యూబ్ లైట్లు పది విద్యుత్ బల్బులను చీపురుపల్లి పట్టణానికి చెందిన కిల్లం శెట్టి సన్యాసిరావు తన తల్లిదండ్రులైన ఆంజనేయులు మాస్టర్ లక్ష్మీ దంపతుల జ్ఞాపకార్థం బుధవారం నాడు ఆలయ నిర్వాహకులు శాస్త్రి శర్మకు వితరణంగా అందజేశారు. ఈ సందర్భంగా సన్యాసిరావు మాట్లాడుతూ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆలయాలకు సంబంధించిన విద్యుత్ పరికరాలను వితరణంగా అందజేస్తున్నానని అదే విధముగా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఆలయ అర్చకులు శాస్త్రి మాట్లాడుతూ పునర్నిర్మాణం జరుపుతున్న ఆలయానికి సంబంధించి దాతలు సహకరించి 8763807807 నెంబరు సంప్రదించి దాతలు మరింతగా సహకరించాలని కోరారు.

కంటి ఉచిత ఆపరేషన్ లకు 34 మంది ఎంపిక

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి లోని మానవీహిత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి 74 మంది హాజరుకాగా 34 మంది ఆపరేషన్ ల కు గుర్తించినట్లు ఆ సంస్థ అధ్యక్షులు బివి గోవిందరాజులు తెలిపారు. చీపురుపల్లి ఏరియా హాస్పిటల్ సూపరిటెండెంట్, ఆప్తమాలజీ డాక్టర్ తిరుపతిరావు సహకారంతో ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం చీపురుపల్లి రెడ్ క్రాస్ కార్యాలయం నిర్వహించారు. ఈ శిబిరము లో ఓపి 74 కాగా 34 మంది ఉచిత కంటి ఆపరేషన్ కొరకు పుష్పగిరి వైద్య శిబిరమునకు పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో. ఏరియా హాస్పిటల్ సూపరిన్టెంట్ సుధీర్, ఆప్తమాలజీ డాక్టర్ తిరుపతిరావు, పుష్పగిరి ఆసుపత్రి టెక్నీషియన్ నాగరాజు, వైద్య సిబ్బంది మరియు కోఆర్డినేటర్ బివి గోవిందరాజులు పాల్గొన్నారు.

16న ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లిలోని ప్రజాపిత బ్రహ్మకుమారిస్ కేంద్రంలో ఉత్తమ శ్రీకృష్ణ, ఉత్తమ రాధ వేషధారణ పోటీలు నిర్వహించనున్నట్లు సేవా కేంద్ర ఇంచార్జ్ బికే శాంతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్స్ విభాగంలో 0 నుంచి 5 సంవత్సరాలు సీనియర్స్ విభాగంలో 6 నుంచి 10 సంవత్సరాలు వయసుగల వారు పాల్గొనాలని ఆమె పేర్కొన్నారు. చీపురుపల్లిలోని శివాలయం వీధిలోని బ్రహ్మకుమారి సేవాకేంద్రంలో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆమె వివరించారు. బహుమతులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన చిన్నారులకు బహుమతి ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. పోటీల్లో పాల్గొనే బాల బాలికలు నృత్యము, పాటలు పాడడం, ఉపన్యాసం లలో ఏదైనా ఒకటి ప్రదర్శించవచ్చన్నారు. ప్రధానంగా పోటీల్లో పాల్గొనాలనుకునే వారి పేర్లను ఈనెల 15వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా సెల్‌నెంబర్: 83099 74599 సంప్రదించి నమోదు చేసుకోవాలన్నారు.

వరి పంటలో యాజమాన్య పద్ధతులను పాటించండి

విశాలాంధ్ర-బాడంగి: వరి పంటలో యాజమాన్య పద్ధతులను రైతులు పాటించవలసిన అవసరం ఉందని బొబ్బిలి సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.మధుసూధన్ రావు తెలిపారు.వాడాడ గ్రామం లో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమం లో బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఖరీఫ్ వరి సాగు యాజమాన్యం పద్ధతులను తెలియజేశారు. యూరియా ,డిఎపి ఎరువులు కి ప్రత్యామ్నాయంగా నానో యూరియా ,నానో డిఎపి వాడకం ఉపయోగించడం ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. వాటి ఉపయోగాలు గురించి అవగాహన కల్పించారు. వాటిని వినియోగించాలని కోరారు. కార్యక్రమం లో వ్యవసాయ అధికారి సూర ప్రకాష్, విఎఎ విజయ్ కుమార్, సర్పంచ్ ప్రతినిధి పూడి సూర్యనారాయణ, గ్రామపెద్దలు అర్నేపల్లి అచ్యుతరావు. తోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

నాటు తుపాకులు కలిగి ఉంటే చట్టరీత్యా నేరం - డీఎస్పీ భవ్య రెడ్డి



విశాలాంధ్ర-బొబ్బిలి: సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అధికారి వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు మండలంలోని మోసూరు వలస, చెలివలస, కోయకొండ వలస గ్రామాలలో ఉదయం 6 గంటల నుండి 9 గంటల మధ్య లైసెన్సులేని నాటు తుపాకులు వెతికి పట్టుకోవడానికి గాను కార్డెన్ సెర్చ్ కార్యక్రమం డీఎస్పీ భవ్య రెడ్డి అధ్యక్షతన, పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో నిర్వహించారు. దీనిలో భాగంగా మోసూరువలస గ్రామంలో అక్రమంగా 25 మద్యం సీసాలతో వాలిపల్లి రామారావు పట్టు పడడం జరిగింది. అనంతరం సదరు గ్రామాల ప్రజలకు అక్రమంగా నాటు తుపాకులు, గంజాయి మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన యెడల వాటి వల్ల వచ్చే ప్రతికూల పరిస్థితుల గురించి, చట్టాల గురించి అవగాహన కార్యక్రమం చేపట్టారు .ఈ కార్యక్రమం లో పోలీస్ స్టేషన్ ఎస్ఐ, ఆర్. రమేష్ రాంభద్రపురం ఎస్ఐ, వి. ప్రసాద్ , బాడంగి ఎస్ఐ, లోకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహన నడిపితే రూ.10 వేలు జరిమానా

విశాలాంధ్ర-బాడంగి : బాడంగి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం మద్యం సేవించి వాహనం నడిపిన ఒక వ్యక్తికి బొబ్బిలి కోర్టు మెజిస్ట్రేట్ పదివేల రూపాయలు జరిమానా విధించారని ఎస్ఐ తారకేశ్వర రావు తెలిపారు. బుధవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా మద్యం సేవించి పట్టుబడిన వ్యక్తిపై కేసు నమోదు చేసి బొబ్బిలి కోర్టు లో హాజరు పరచగా 10000 జరిమానా విధించారని అన్నారు. అదేవిధంగా ఇద్దరు వ్యక్తులు బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించినందున వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా 500 రూపాయలు చొప్పున జరిమానా వేశారని తెలిపారు. పౌరులు ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ఆరుబయట మద్యం సేవించిన కఠిన చర్యలు తప్పు అన్నారు.

సచివాలయాలను సహాయ కమిషనర్ తనిఖీ

విశాలాంధ్ర-విజయనగరం :స్థానిక ఫూల్ బాగ్ 2వ నెంబర్ సచివాలయాన్ని, విజయలక్ష్మి నగర్ లోని 4వ నెంబర్ సచివాలయాన్ని బుధవారం నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా సచివాలయాలకు చేరుకున్న ఆయన రికార్డులను తనిఖీ చేశారు. హాజరు పట్టీని గమనించారు. కార్యదర్శులు విధుల నిర్వహణ ఏ విధంగా చేపడుతున్నారని ఆరా తీశారు. ఈ సందర్భంగా సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు మాట్లాడుతూ మెరుగైన పౌర సేవలను అందించి, ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలు సక్రమంగా అమలయ్యే విధంగా కార్యదర్శులు జాగ్రత్త వహించాలన్నారు. ప్రజా ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించే దిశగా చూడాలన్నారు. క్లిష్టతరమైన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు. పని తీరుని మెరుగుపరుచుకుని సకాలంలో పౌరసేవలందే విధంగా చూడాలన్నారు.

దోమల నియంత్రణకు ప్రత్యేక చర్యలు: కమిషనర్ నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం: నగరంలో దోమల నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటున్నామని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఆదేశాలతో ప్రజారోగ్య సిబ్బంది పలు ప్రాంతాలలో దోమల వృద్ధి కేంద్రాలను నశింపజేయడానికి అవసరమైన ఆయిల్ బాల్స్ ను విడిచిపెట్టారు. చెరువులు, కుంటలు, కాలువలలో నీరు నిలువ ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేకించి తయారు చేసిన ఆయిల్ బాల్స్ ను విడిచిపెట్టారు. కాలువల్లో పేరుకుపోయిన పూడికలను తొలగించి వేశారు. చెత్తాచెదారాలను ప్రణాళిక చేసి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను ఇప్పటికే గుర్తించి ఆయాచోట్ల ఆయిల్ బాల్స్ ను విడిచిపెట్టామన్నారు. ఆయిల్ బాల్స్ విడిచే విధానంలో కొత్త పద్ధతిని ఈసారి ప్రయోగిస్తున్నట్లు చెప్పారు. ఆయిల్ బాల్స్ ను చిన్నచిన్న గోనె సంచులలో మూటగా కట్టి ఐదు రోజులపాటు నిల్వ ఉంచిన తర్వాత వాటిని నీటి నిల్వ కేంద్రాల వద్ద విడిచిపెట్టడం జరుగుతుందన్నారు. ఈ విధానం వల్ల సత్ఫలితాలు వచ్చే అవకాశం ఉందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రజలు కూడా దోమల నియంత్రణకు కృషి చేయాలన్నారు. ఎక్కడా నీరు నిలవ లేకుండా చూడాలన్నారు. కాలువలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

:దేశ సమగ్రతకు, సౌభ్రాతృత్వానికి త్రివర్ణ పతాకం స్ఫూర్తి

విశాలాంధ్ర-విజయనగరం :దేశ సమగ్రతకు, సౌభ్రాతృత్వానికి త్రివర్ణ పతాకం స్ఫూర్తిగా నిలుస్తుందని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య అన్నారు.హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బుధవారం భారీ బైక్ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక అంబేద్కర్ జంక్షన్ (బాలాజీ జంక్షన్) నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా మయూరి జంక్షన్ వరకు సాగింది. ఈ ర్యాలీలో నగరపాలక సంస్థ కార్యాలయ సిబ్బంది, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు. ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని వివిధ దశల్లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎంతోమంది త్యాగధనుల ప్రాణార్పణ ఫలితంగా సిద్ధించిన స్వాతంత్ర దినోత్సవ ఔన్నత్యాన్ని భావితరాలకు అందించాల్సిన గురుతర బాధ్యత అందరి పైన ఉందన్నారు. ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగురవేసి స్వాతంత్ర ప్రాధాన్యత వెల్లివిరిసే విధంగా చేయాలన్నారు. సచివాలయ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది ఈరోజు బైక్ ర్యాలీ చేపట్టడం జరిగిందన్నారు.

గ్రంథాలయాలతో యువత భవితకు దారులు :ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: గ్రంథాలయాలతో యువత భవితకు దారులు ఏర్పరుచుకోవచ్చునని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. పట్టణం లో గల శాఖ గ్రంథాలయంలో చదువుకొని పోలీస్, సివిల్ ఉద్యోగాలు సాధించిన వసంత గణేష్, నొడాసరి సన్యాసిరావు, వంతల ప్రవీణ్ కుమార్, వత బోయిన వెంకట శివాజీ, లెక్కల గణేష్ అనే ఐదుగురు విద్యార్థులు శాఖ గ్రంథాలయ అధికారి దామోదర శ్రీధర్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం పి పి. జి. సోమేశ్వర రావు , సర్పంచ్ గొరపల్లి సంతోష్ కుమారి, ఎం పి టి సి మజ్జి దేవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అవయవ దానం పై అవగాహనను పెంపొందిద్దాం

విశాలాంధ్ర-బొబ్బిలి: అవయవ దానంపై విస్తృతమైన అవగాహన, ప్రోత్సాహాన్ని ప్రమోదించాల్సిన అవసరం ఉందని కారుణ్య ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ జె సి రాజు అన్నారు. ప్రపంచ అవయవదాన సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం కారుణ్య ఫౌండేషన్ కార్యాలయంలో గోడ పత్రికల ప్రదర్శన అవగాహన కార్యక్రమాన్ని కారుణ్య సంస్థ కార్యదర్శి ని హెచ్ జె ప్రవీణ్ కుమార్ నిర్వహించారు. ఈసందర్భంగా అవయవదానం చేద్దాం అంటూ గోడపత్రికలను ప్రదర్శించారు. అనంతరం జె సి రాజు మాట్లాడుతూ సేవా అన్నిటిలోకి అవయవదానం గొప్పదని ఒక వ్యక్తి మరణానంతరం అవయవదానం 8 మందికి పునర్జన్మను ప్రసాది స్తున్నదని అన్నారు .చనిపోయిన తరువాత మట్టిలో కలిసి పోయేకంటే అవయవదానం చేస్తే ,అవయవాలుదానం చేసిన వ్యక్తి అమరజీవి అవుతాడన్నారు రోటరీ, కారుణ్య సంస్థల ఆధ్వర్యంలో అవయవదానం పై విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక కార్యదర్శి సత్యం నాయుడు, కారుణ్య సభ్యులు రామ కృష్ణ, పి వి వి చిన్ని బాబ్, చందు, లక్ష్మీ ప్రసన్నరావు, అశోక్ , ఆర్ ఎస్ రాజు ,, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సెల్ఫీ విత్ తిరంగా ..

విశాలాంధ్ర-వంగర : మండల తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో 79 వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా, హర్ ఘర్ తిరంగా లో భాగంగా ఏర్పాటుచేసిన సెల్ఫీ విత్ తిరంగా బ్యాక్ లో తాసిల్దార్ ఎం రాజశేఖర్ బుధవారం సెల్ఫీ తీసుకొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సెల్ఫీ విత్ తిరంగా లో పాల్గొని, రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తాసిల్దార్ రాజశేఖర్ తెలిపారు. ఈ సెల్ఫీలు ద్వారా మన దేశ ఖ్యాతిని పెంచడానికితోడ్పడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో కార్యాలయ సిబ్బంది పలువురు వీఆర్వోలు వీఆర్ఏ లు తదితరులు పాల్గొన్నారు.

అన్నివేళలా వైసిపి భరోసా...

వైసిపి ప్రచార విభాగం విజయనగరం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు చీపురుపల్లి మండల వైస్సార్ పార్టీ అధ్యక్షులు మీసాల వరహాలనాయుడు

విశాలాంధ్ర-చీపురుపల్లి : అన్నివేళలా మీకు మేము భరోసాగా ఉంటామని వైసిపి ప్రచార విభాగం విజయనగరం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు, మండల వైస్సార్ పార్టీ అధ్యక్షులు మీసాల వరహాలనాయుడు కార్యకర్తలు కు, ప్రజలకు భరోసా కల్పించారు పట్టణంలో బుధవారం పలువురు అనారోగ్య కారణాలతో ఇబ్బంది పడుతున్న వాళ్ళ ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎవరికి ఏకష్టం వచ్చినా రాత్రనక పగలనక తేడా లేకుండా వైస్సార్ పార్టీ నాయకులకు ఒక ఫోన్ కాల్ చేస్తే తప్పకుండా మీ దగ్గర ఉండి మీ కష్టాల్లో అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో రామాంజనేయ కాలనీ, జి అగ్రహారం, లావేరు రోడ్డు పంచాయతీ వార్ మెంబెర్ కృష్ణ, బూరద శ్రీను, చీపురుపల్లి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రఘుపాత్రుని శివ కుటుంబాలను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఏమి అవసరం వచ్చినా తనను సంప్రదించాలని ఆయా కుటుంబాలనికి భరోసా ఇచ్చారు. శ్రీనివాస్ నాయుడుతో పాటు మీసాల వరహాలనాయుడు, రౌతు పైడిరాజు, గవిడి సురేష్, కోరుకొండ దాలయ్య, కర్రోతు ప్రసాద్, ప్రభాత్ కుమార్, అఖిల్, దబ్బాడ ఆనంద్, ఇజ్జురోతు శ్రీను, పట్నాయక్ శ్రీను, బూరద సంతు, విల్ల అప్పలరాజు, రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేకంగా 'డ్రంకెన్ డ్రైవ్' తనిఖీలు :ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఐపిఎస్ ఆదేశాలతో రహదారి భద్రతలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో బ్లాక్ స్పాట్స్, ముఖ్యకూడళ్ళు వద్ద విస్తృతంగా 'డ్రంకెన్ డ్రైవ్' తనిఖీలు చేపట్టామని, మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారులపై 'డ్రంకెన్ డ్రైవ్' కేసులు నమోదు చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్ ఆదేశాలతో రహదారి భద్రతకు జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 4 నుండి 10 వరకు 'డ్రంకెన్ డ్రైవ్'పై స్పెషల్ డ్రైవ్ చేపట్టామన్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్లో మద్యం సేవించి వాహనం నడిపిన వాహనదారులపై 'డ్రంకెన్ డ్రైవ్' 295 కేసులు నమోదు చేసామన్నారు. తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలను నడపడం వలన కలిగే అనర్థాలను వాహనదారులకు వివరిస్తూ, కౌన్సిలింగ్ నిర్వహించారన్నారు. వాహనాలు నడిపే వాహనదారులు రహదారి భద్రత నియమాలు తప్పని సరిగా పాటించాలన్నారు. ప్రతీ ఒక్కరూ భద్రత ప్రమాణాలను పాటిస్తూ, సురక్షితంగా గమ్య స్థానాలు చేరుకోవాలన్నారు. రహదారి భద్రత నియమాలను అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడపడం వలన ప్రమాదాలకు గురై, వారి ప్రాణాలకు ముప్పుగా మారుతున్నద వాస్తవాన్ని ప్రతీ ఒక్క వాహన దారుడు గుర్తించాలన్నారు. రహదారి ప్రమాదాల నియంత్రణ చర్యల్లో భాగంగా ప్రత్యేకంగా చర్యలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ ప్రత్యేక డ్రైవ్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 295 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులను నమోదు చేసి, వివిధ కోర్టుల్లో అభియోగ పత్రాలను దాఖలు చేసామని తెలిపారు. ఈ ప్రత్యేక డ్రైవ్ను విజయనగరం డీఎస్పీ ఎం. శ్రీనివాసరావు, బొబ్బిలి డీఎస్పీ జి.భవ్యరెడ్డి, చీపురుపల్లి డీఎస్పీ ఎస్.రాఘవులు, సంబంధిత సిఐలు పర్యవేక్షించారన్నారు.

నగరంలో అనధికార ప్రకటనలు, ప్రచారాన్ని అనుమతి లేదు..

విశాలాంధ్ర-విజయనగరం :నగరంలో అనధికార ప్రకటనలు, ప్రచారాన్ని అనుమతించేది లేదని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య అన్నారు. బుధవారం నగరంలోని ఓ నగల దుకాణం తన వ్యాపార ప్రచార నిమిత్తం అనుమతులు తీసుకోకుండా చేపడుతున్న ప్రచార వాహనాన్ని ప్రణాళిక సిబ్బంది అడ్డుకున్నారు. స్థానిక కొత్తపేట కుమ్మరి వీధి వద్ద ప్రణాళిక కార్యదర్శి, ఇతర సిబ్బంది వాహనాన్ని నిలువరించి తను అనుమతులను పరిశీలించారు. అయితే తాము ఎటువంటి అనుమతులు తీసుకోలేదని తెలపడంతో వాహనాన్ని అడ్డుకొని నగరపాలక సంస్థ ప్రణాళిక అధికారుల వద్దకు తీసుకుని వెళ్లారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా ప్రచారాన్ని గాని ప్రకటన బోర్డులను గాని అనుమతించబోమని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని గతంలో అనేకసార్లు వివరించినప్పటికీ కొంతమంది తమ ఆదేశాలను భేఖాతరు చేస్తూ అనధికార ప్రచారాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇటువంటి విషయంలో తమ సిబ్బంది ఉపేక్షించబోరని, తక్షణమే వాహనాలను, ప్రకటన బోర్డులను స్వాధీనం చేసుకుంటారని చెప్పారు. ఇప్పటికైనా ఈ విషయాన్ని పూర్తి అవగాహన పెంచుకొని దుకాణాదారులు అనుమతులు లేకుండా ఎటువంటి ప్రచారాన్ని, ప్రకటన బోర్డులను ఏర్పాటు చేయరాదని స్పష్టం చేశారు..

అన్నదాతల అభివృద్ధికే ప్రథమ ప్రాధాన్యం

ఎమ్మెల్యే కోళ్ల

విశాలాంధ్ర-శృంగవరపుకోట: కూటమి ప్రభుత్వం అన్నదాత అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నదని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. బుధవారం నియోజకవర్గంలో లక్కవరపుకోట మండలంలోని గోల్డ్ స్టార్ జంక్షన్ నుంచి శృంగవరపుకోట దేవి కూడలి వరకు సుమారు15 కిలోమీటర్ల 200 ట్రాక్టర్లతో అన్నదాత సుఖీభవ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ.అందరి కడుపు నింపే రైతన్నకు ఏ కష్టం రాకూడదని, శ్రమతో సేద్యం చేస్తూ.. రక్తంతో పంటలు పండిస్తున్న అన్నదాతకు అండగా నిలిచి, ఆతిరిక్తంలో కొండెక్కాలని పంచుకోవాలనే సదుద్దేశంతోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం ద్వారా తొలి విడత పెట్టుబడి సాయం 7 వేలు అందడంతో రాష్ట్రవ్యాప్తంగా అన్నదాతలు ఆనందంతో ఉన్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దార్శనికతతో వ్యవసాయంలో టెక్నాలజీ వినియోగాన్ని తెచ్చి రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గొంప కృష్ణ, బాలాజీ అప్పలరాజు ప్రసాద్, దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లునాయుడు, మండల పార్టీ అధ్యక్షులు గొంప వెంకటరావు,రాష్ట్ర డైరెక్టర్లు , గవర మరియు వెలమ కార్పొరేషన్ డైరెక్టర్లు మల్ల రామకృష్ణ, మాకిరెడ్డి శ్రీ లక్ష్మీ,పీఏసీఎస్ చైర్మన్ కోళ్ల శ్రీను, డైరెక్టర్లు గొంప పోతునాయుడు, గంటపల్లి దేముడు నాయుడు,ఇందుకూరి శ్రీనురాజు,కృష్ణమరియు కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గడిగెడ్డ రిజర్వాయర్ నుండి నీరు విడుదల

విశాలాంధ్ర-గుర్ల: తాతావారికిట్టలి గ్రామం లోని గడిగెడ్డ నుండి దిగువ చెరువులకు విజయనగరం శాసనసభ్యులు కిమిడి కళావెంకటరావు గేట్లు ఎత్తి బుధవారం నీరు విడుదల చేశారు. గడిగెడ్డ రిజర్వాయర్ నుండి నీరు విడుదల చేసేందుకు వచ్చిన ఎమ్మెల్యే తాతావారి కిట్టలి గ్రామస్తులు ఘన స్వాగతం పలికి సత్కరించారు. కూటమి పాలనలో పుష్కలంగా వర్షాలు పడడం, గత వైకాపా ఏడాదిల్లో నీళ్లు లేక ఎదుర్కొన్న ఇబ్బందుల నుండి నేడు నీళ్లు పుష్కలంగా విడుదలచేసి పట్ల ప్రజలు తమ ఆనందాన్ని ఎమ్మెల్యే కళావెంకట్రావుతో పంచుకున్నారు.రిజర్వాయర్ వద్ద ఎమ్మెల్యే కళావెంకటరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గేట్లు ఎత్తి దిగువ చెరువులకు నీటిని విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, గ్రామస్తులు, పార్టీ కీలక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ మా ప్రాంతంలో విచారణ చేయాలి

జిందాల్ గిరిజన రైతులకు ఆదుకోవాలి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : బొడ్డవరలో జరుగుతున్న జిందాల్ నిర్వాసితుల శాంతియత నిరసన 53వ రోజుకు చేరింది ఈ సందర్భంలో జిందాల్ నిర్వాసిత గిరిజన రైతులు మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం పల్నాడు జిల్లా లో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో సెజ్ కోసం పవర్ కంపెనీ కి ఇచ్చిన భూముల వద్దకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెళ్లి విచారణ జరిపించి అక్రమాలు జరిగాయి అని ఆ భూముల రిజిస్ట్రేషన్ రద్దు చేసి అక్కడి రైతులకి న్యాయం చేశారు. అలాగే మా భూములు జిందాల్ కంపెనీ చేస్తున్న దోపిడీ, మోసాలను ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ మా ప్రాంతానికి వచ్చి విచారణ జరిపించి మా భూములను మాకు ఇప్పించి న్యాయం చెయ్యాలని కోరుకుంటున్నాము అని అన్నారు. మేము గత 53 రోజుల నుంచి శాంతియుతంగా మా గోడును చెబుతున్నా ప్రభుత్వం కానీ ,అధికారులు కానీ ,ప్రజా ప్రతినిధులు కానీ ఎవరు మా వైపు చూసే పరిస్థితి లేదు జిందాల్ కంపెనీ తరుపున మాకు కొందరు అధికారులు, ప్రజాప్రతినిధులు చేతులు కలిపి గిరిజనుల జీవన హక్కులను తుంగలో తొక్కుతున్నారని,ఆ వేదన వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జిందాల్ గిరిజనుల సమస్యను పరిష్కరించే వరకు మా పోరాటాన్ని కొనసాగిస్తామని జిందాల్ భూ సమస్య పరిష్కారం చేయాలని ...

ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి

విశాలాంధ్ర-రాజాం: కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను, దగా పాలనని గడప గడపకు వెళ్లి ప్రజల సమక్షంలో బహిరంగంగా ఎండగట్టాలని రాజాం నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డా. తలె రాజేష్ అన్నారు. ఈ మేరకు రాజాం టౌన్ లో కస్పా వీధి, బుక్కా వీధి లలో గడప గడపకు వెళ్లి ప్రజలకు చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తు చేస్తూ రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని డా.రాజేష్ స్థానిక పట్టణ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నేతృత్వంలో నిర్వహించారు.ఈ సందర్భంగా డా .రాజేష్ మాట్లాడుతూ ప్రజలు ఎప్పుడు అవసరం పడకుండా ఉండేందుకు గత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో వాలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల ఇళ్ల వద్దకే నేరుగా సంక్షేమాన్ని అందించామని అన్నారు. ఎన్నికల్లో మేనిఫెస్టోలో కూటమి నాయకులు ఇచ్చిన 50 సంవత్సరాలకే పెన్షన్, 50 లక్షల ఉద్యోగాలు, సంవత్సరానికి 10 లక్షల ఉద్యోగాలు, ప్రతి నెల మహిళలకు ఆడబిడ్డ నిధి క్రింద రూ.15 వందలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం క్రింద ఎంతమంది ఉంటే అంతమందికి రూ. 15 వేలు ఇస్తామని చెప్పి 13 వేలే ఇచ్చి తల్లులకు మోసం చేశారని, విల్లలకు ఫీజు రీఇంబర్స్‌మెంట్ రూ.6200 కోట్లు బకాయిలు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఎప్పుడిస్తారని కూటమి ప్రభుత్వాన్ని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాజాం టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాస రావు,వల్లిని విభాగం అధ్యక్షులు ఆశపు సూర్యం, ఎంప్లాయిస్ %%% పెన్షనర్ల విభాగం అధ్యక్షులు పాలవలస శ్యామ్ సుందర్ రావు, నియోజకవర్గ ఆర్ టి ఐ విభాగం అధ్యక్షులు వంజరపు విజయ్ కుమార్,యువ నాయకులు యందవ చిన్నారావు, జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు గండవరపు హేమంత్,మున్సిపల్ విభాగం అధ్యక్షులు శాసపు వేణు నాయుడు,యువ నాయకులు సలాది సతీష్, వట్ట%%% నీలకంఠం, కే.శేఖర్, సి.నారాయణ రావు, కొత్త రాజా, దొర జగన్నాధం మరియు రాజాం టౌన్ వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

అప్పన్నపాలెంలో పర్యటించిన జెడ్పి సిఈఓ

విశాలాంధ్ర-కొత్తవలస : కొత్త వలస మండలంలోని అప్పన్నపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో విజయనగరం జిల్లా పరిషత్ సీఈఓ బి.సత్య నారాయణ బుధవారం పర్యటించారు. గ్రామ సర్పంచ్ కోన దేముడు, ఇంచార్జి ఎంపీడీఓ శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి కె.దీపికతో కలిసి వీధులను సందర్శించారు. తడి, పొడి చెత్త పై ప్రజలకు అవగాహన కల్పించారు. ముందుగా గ్రామంలోని వాటర్ ట్యాంకులను పరిశీలించారు. పారిశుధ్య సిబ్బంది పని తీరుపై ఆరా తీశారు . గ్రామంలో బవిఆర్ఎస్ కాల్స్ పట్ల అవేర్నెస్ కలిగి ఉండాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు.

సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాన్ని రాష్ట్ర ఉత్సవంగా జరపాలి

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాన్ని రాష్ట్ర ఉత్సవంగా జరపాలని జీవో నెంబర్ 8 6 2 జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని భారత నాస్తిక సమాజం & హేతువాద సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్ వెంకటసుబ్బయ్య, భారత నాస్తిక సమాజం ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి బంకురు జోగినా యుడు అన్నారు. బుధవారం స్థానిక అమర్ భవన్ వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వీటిని ఆదేశించినటువంటి జీవో పత్రాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎన్ వెంకటసుబ్బయ్య, బి జోగి నాయుడు మాట్లాడుతూ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాన్ని రాష్ట్ర ఉత్సవంగా జరపడం రాజ్యాంగ విరుద్ధమైనదన్నారు. అనంతపురం జిల్లా పుట్టపర్తి లో ఉండే సత్య సాయి బాబా అసలు పేరు రత్నాకరం సత్యనారాయణ రాజు అని శిరిడి సాయిబాబా మరణానంతరం శిరిడీ తొలగించి ఆ పదానికి బదులుగా తన పేరులోని సత్య ను జోడించి సత్య సాయి బాబా పేరు మార్చుకోవడం జరిగిందన్నారు. వివిధ సంస్థలను విశ్వాసాలను నమ్ముకొని ఉన్న మన రాష్ట్రానికి పుట్టపర్తి సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాల వేడుకగా జరపడం రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నమైనదన్నారు. వెంటనే ఆ ఉత్తర్వులను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ కృష్ణ ప్రసాద్, బండి శ్రీనివాస్, ఎం షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కోళ్ళను కలిసిన జిల్లా ఆర్టీసీ రీజనల్ మేనేజర్

విశాలాంధ్ర-వేపాడ : ఈనెల 15వ తేదీ నుంచి మహిళలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కల్పిస్తున్న ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం "స్త్రీశక్తి" సన్నద్ధతపై ఎస్.కోట కోళ్ల లలిత కుమారిని లక్కవరపుకోటలో గల వారి క్యాంపు కార్యాలయంలో ఆర్టీసీ విజయనగరం జిల్లా రీజనల్ మేనేజర్ జి.వరలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే ఆగస్టు 15వ తేదీన ఎస్.కోట డిపోలో స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారం భోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని ఆమె ఎమ్మెల్యేని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయనగరం జిల్లాలో గల ఉచిత బస్సులు 160 అందులో 137 మాత్రమే ఉచిత బస్సు సర్వీస్ పరిధిలోకి వస్తాయని అందులో 108 పల్లె వెలుగు సర్వీసులు 4 అల్ట్రా పల్లె వెలుగు 8 ఎక్స్‌ప్రెస్ సర్వీసులు 14 మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీసులు వినియోగంలోకి వస్తాయన్నారు. అలాగేఅలాగే ఎస్.కోట ఆర్టీసీ డిపోలో మొత్తం 44 బస్సులు కలవు అందులో ఉచిత బస్సు ప్రయాణం పరిధిలో కలిగినవి 34 అని తెలిపారు.

జ్వరాలు, డైయేరియాపై అప్రమత్తంగా ఉండాలి...

వియ్యంపేట డాక్టర్ గోపాలకృష్ణ

విశాలాంధ్ర-కొత్తవలస : వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్గునియా, పచ్చకామెర్లు, వాంతులు, విరోచనాలు ప్రభలే అవకాశం ఉంది కావున ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని వియ్యంపేట విహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ గోపాలకృష్ణ సూచించారు. బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. అన్నీ హెల్త్, వెల్ నెస్ సెంటర్స్ లో సిబ్బంది, మందులు అందుబాటులో ఉన్నాయని, కుక్క కాటు, పాము కాటు మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జూన్ టూ సెప్టెంబర్ నెల వరకు మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది గనుక ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధులు పై గ్రామాల్లో అవగాహనా కల్పిస్తున్నామన్నారు. స్కూల్, మరియు అంగన్వాడీ పిల్లలు కి జ్వరాలు, స్టాప్ డైయేరియా, మలేరియా, డెంగీ పై అవగాహనా కల్పించినట్లు తెలిపారు. ఈ సీజన్లో చేపలు, మాంసం, గోంగూర, బిర్యానీలు, నిల్వ ఆహార పదార్థాలు తినరాదని... వేడి, వేడి ఆహారపదార్థాలు తినాలని, వండిన ఆహార పదార్థాలపై మూతలు ఉంచాలని, కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని తెలిపారు. ఇంటి ముందు నీరు నిల్వ ఉండరాదని, గోలేలు, కుండీలు వారానికి ఒకసారి కడిగి అరబెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఈశ్వరరావు, ఆప్తాలమిక్ ఆఫీసర్ ఈశ్వరరావు, ఎమ్. ఎల్. హెచ్. పి. అనూషరాణి,హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఏ. ఎన్. ఎమ్ సత్యవతి, ఆశ వర్కర్స్ వెంకటలక్ష్మి, గౌరీ, ఎర్రమ్మ లు, అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.

20 శాతం సీట్లలో ఈ ఏడాది మిగిలిన సీట్ల భర్తీకి నోటిఫికేషన్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లాలో ఉన్న అన్ని ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో పేద, బలహీన వర్గాల పిల్లలకు విద్య హక్కు చట్టం కింద కేటాయించిన 20 శాతం సీట్లలో ఈ ఏడాది కొన్ని మిగిలిపోయిన సీట్ల భర్తీ కోసం ఆదనపు నోటిఫికేషన్ సమగ్ర శిక్షా ,ఆంధ్రప్రదేశ్ .అమరావతి విడుదల చేశారని జిల్లా విద్యాశాఖ అధికారి యు. మాణిక్యం నాయుడు, సమగ్ర శిక్షా అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ డా. ఏ రామారావు తెలిపారు .2025- 26 విద్యా సంవత్సరానికి ప్రైవేట్ అన్ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో 25శాతం సీట్లు పేద, బలహీన వర్గాలకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 12వ తేదీ నుండి 20 తేది వరకు అవకాశం ఉందని, లాటరీ ఫలితాలు ఈనెల 25వ తేదీనవిడుదలవుతాయని తెలిపారు. ఐదు కిలోమీటర్ల లోపు ఉన్న ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలలో సీట్ల భర్తీ కోసం ఆన్లైన్లో http://CSE.ap.gov.in వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఎస్ కోట పోలీస్ స్టేషన్ పరిధిలో

నేర నియంత్రణే లక్ష్యంగా కార్డెన్ అండ్ సెర్చ్

విశాలాంధ్ర-శృంగవరపుకోట: నేరాలు నియంత్రించి ప్రజల భద్రత రక్షణ కల్పించడంలో భాగంగా ఎస్ కోట పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న బర్మా కాలనీ, శ్రీనివాస కాలనీ, కొత్త అద్దతీగ ప్రాంతాలలో సుమారు 60 ఇళ్ళలో బుధవారం కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయా ప్రాంతాల ప్రజలకు నాటు తుపాకీలు మారణాయుధాలు కలిగి ఉండటం నేరమని వారికి అవగాహనన కల్పించారు. లైసెన్స్ లేకుండా ఆయుధాలు కలిగి ఉండడం చట్టరీత్యా నేరమని ఎవరు వద్దనైనా అనుమతులు లేకుండా ఆయుధాలు లభిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

వర్షాకాల పరిశుభ్రతపై అవగాహన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రభుత్వ వైద్య కళాశాలలోని స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కమ్యూనిటీ మెడిసిన్ విభాగం దుప్పాడ గ్రామంలో వర్షాకాల పరిశుభ్రతపై కమ్యూనిటీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా రాకోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆరోగ్య సిబ్బందితో కలిసి కమ్యూనిటీ మెడిసిన్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, లెక్చరర్లు , ట్రైనీ వైద్యులు దుప్పాడ గ్రామంలో వర్షాకాల పరిశుభ్రతపై అవగాహన కల్పించడానికి సమూహ సమావేశాలు, ర్యాలీలు నిర్వహించారు, పాఠశాల , అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. ప్రభుత్వ వైద్య కళాశాల కమ్యూనిటీ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివ కుమార్ సీజనల్ వ్యాధులను నివారించడానికి తీసుకోవాల్సిన నివారణ చర్యలపై వివరించారు. పరిశుభ్రతను కాపాడుకోవడం, దోమల నివారణ మందులను ఉపయోగించడం, సురక్షితమైన తాగునీటిని నిర్ధారించడం మరియు వరదలు ఉన్న ప్రాంతాలను నివారించడం వల్ల ఈ వ్యాధుల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు అన్నారు. డాక్టర్ జెఎన్వి శ్రీనివాస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కమ్యూనిటీ మెడిసిన్

గవర్నమెంట్ మెడికల్ కాలేజీ విజయనగరం మాట్లాడుతూ అత్యంత సాధారణ రుతుపవన వ్యాధులు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, డయేరియా వ్యాధులు సరైన వ్యర్థాల తొలగింపు ద్వారా నివారించబడతాయని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోండి మరియు దోమల పెంపకం ప్రదేశాలను తగ్గించడానికి నీరు నిలిచిపోకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. కేశవ్ కుమార్ లెక్చరర్ పార్వతి దేవి జగదీష్ ట్రైనీ డాక్టర్లు మెడికల్

కూటమీ నాయకులు, రైతులు ట్రాక్టర్ ర్యాలీ

విశాలాంధ్ర-పూసపాటిరేగ : ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం "అన్నదాత సుఖీభవ" పథకాన్ని అమలు రైతులకు ఆర్థిక సహాయం అందించిన సందర్భంగా రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈరోజు రైతులతో ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు ఆధ్వర్యంలో ట్రాక్టర్లతో ర్యాలీని నాతవలస నుంచి పూసపాటిరేగ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ కార్యాలయం వరకు. ర్యాలీ నిర్వహించి అనంతరం సభ ఏర్పాటు చేసి ప్రముఖుల ప్రసంగించారు. జరిగినది ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి , జిల్లా టీడీపీ పార్టీ అధ్యక్షులు , డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు భోగాపురం మండలం లితెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ కర్రోతు సత్యనారాయణ విశాఖ నార్త్ పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్ ,మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్ పూసపాటిరేగ మండల పార్టీ అధ్యక్షులు మహంతి శంకర్రావు , పార్లమెంట్ అధికార ప్రతినిధి గేదెల రాజారావు , రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి పతివాడ విద్యాసాగర్ నాయుడు తదితర నాయకులు కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు. కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.